


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

గురువారం 26 జూన్ 2025 పేజీలు 8


# ఆన్‌లైన్‌లో ప్రభుత్వ సేవలు

- ఆగస్టు 15 నాటికి అందుబాటులోకి..
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

2లో




## సుపరిపాలనలో
# తొలి అడుగువేశాం



- హామీలన్నీ నిలబెట్టుకుంటూ అందరి మనసులను గెలవాలన్నదే కూటమి లక్ష్యం
- మంత్రి నారా లోకేష్
- నగరంలోని మూడు స్తంభాల సెంటర్ వద్ద ఘన స్వాగతం పలికిన మంత్రులు కొల్లు రవీంద్ర, వాసంశెట్టి సుభాష్

వివరాలు 2లో



## గంజాయిపై
# ఉక్కుపాదం







- గంజాయి తరలిస్తున్న నిందితుల ఆటకట్టించిన కృష్ణలంక పోలీసులు
- ఇద్దరు నిందితుల అరెస్ట్, సుమారు రూ.15 లక్షల విలువైన 200 కేజీల గంజాయి స్వాధీనం

విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ : గంజాయి రవాణ, విక్రయం కొనుగోలు విషయంలో రాష్ట్రపోలీసు శాఖ అత్యంత పటిష్టంగా నిఘాను ఏర్పాటు చేసి మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా మార్చేందుకు నిరంతరం ప్రయత్నిస్తూనే ఉన్నారు. గతంలో పలు అక్రమ మాదకద్రవ్యాల కేసులలో అరెస్ట్ కాకుండా తప్పించుకుని తిరుగుతున్న వారిపై కూడా నిఘా ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో బుధవారం కృష్ణలంక పోలీసులు గంజాయి తరలిస్తున్న వ్యక్తులను, రవాణా చేస్తున్న వాహనాలను చాకచక్యంగా

7లో..

విశిష్ట రాజ్యాంగంతో విశ్వగురుగా
# అఖండ భారత్

సంవిధాన్ హత్యా దివస్ ర్యాలీలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

7లో



# ఆన్‌లైన్‌లో ప్రభుత్వ సేవలు

## ఆగస్టు 15 నాటికి అందుబాటులోకి.. : ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు




**విజయవాడ బ్యూరో, జూన్ 25, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ సేవలను ఆన్‌లైన్‌లో తేనున్నామని, ఆగస్టు 15వ తేదీ నాటికి అందుబాటులోకి వస్తున్నాయని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలిపారు. ప్రజలు ఏ ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లాల్సిన అవసరం ఉండదని స్పష్టం చేశారు. జాతీయ, ప్రాంతీయ ఆర్థిక అంశాలపై చర్చించే అత్యున్నత వేదిక ఫిక్కీ జాతీయ కార్యనిర్వాహక సంఘం (ఎన్‌ఈసీ) సమావేశాన్ని విజయవాడలోని నోవోటెల్ లో ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే 503 సేవలు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు. వాట్సాప్ ద్వారా కూడా ఉపయోగించుకోవచ్చన్నారు. డిజిటల్ పరిపాలనలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే మొదటి స్థానాన్ని దక్కించుకునే దిశగా ముందుకెళ్తున్నదని వెల్లడించారు. సేవల కోసం జియో ట్యాగ్ ఆధార్ ప్రామాణీకరణ వ్యవస్థను ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. ఇది ప్రభుత్వ సేవలు, ఔషధాల పంపిణీ, అత్యవసర సహాయం తదితర వాటికి విస్తరించనున్నామని చెప్పారు. సాదారణ ఆన్‌లైన్ సేవలకే పరిమితం కాకుండా, వాయిస్ ఆధారిత బస్సు రిజర్వేషన్ సేవల వరకు విస్తరించిందన్నారు. ప్రజలు ఒక నెంబర్‌కు ఫోన్ చేసి తమ ప్రయాణ అవసరాలు తెలపవచ్చన్నారు. వెంటనే బస్సు సమయ పట్టికలు, రిజర్వేషన్ సమాచారం అందుతుందన్నారు. అంతగా చదువుకోలేని వారికి కూడా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. వాయిస్ ఆధారిత ప్రభుత్వ సేవల దిశగా కీలక మార్పుగా చెప్పవచ్చన్నారు. ఈ డిజిటల్ మార్పును అమలు చేసేందుకు రియల్ టైం డేటా మౌలిక వసతుల ఏర్పాటును సూచించారు. ఇది రాష్ట్రవ్యాప్తంగా 40-50 పారామీటర్లను పర్యవేక్షిస్తుందన్నారు. వీటిలో ఉష్ణోగ్రత, ఆర్ద్రత, గాలి నాణ్యత, గాలి దిశ, జలాశయాల నీటి స్థాయిలు, భూగర్భజల పరిస్థితులు, మట్టిలోని లక్షణాలు వంటివి ఉన్నాయన్నారు. ఈ నెట్‌వర్క్ ద్వారా తుపాన్లు, వరదలు, మేఘాలు, మెరుపులు వంటి ప్రకృతి విపత్తులపై ముందస్తు హెచ్చరికలు ఇవ్వవచ్చన్నారు. దీని ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచంలోనే పర్యావరణ పర్యవేక్షణలో అగ్రగామిగా నిలపాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ రియల్‌టైం డేటాతోనే 95 శాతం కచ్చితత్వంతో సమాచారం ఇవ్వవచ్చన్నారు. నిరంతర పర్యావరణ నిఘా ద్వారా భారీ మార్పులకు దారితీసే అవకాశం ఉంటుందన్నారు.

ఆధునిక పౌర గుర్తింపు వ్యవస్థ.. ఇది జియోట్యాగింగ్, ఆధార్ ధృవీకరణతో ప్రతి కుటుంబానికి విస్తృత డేటా ప్రొఫైల్స్‌ను సృష్టించనుందన్నారు. ప్రతి ఇంటిని జియో మ్యాపింగ్ ద్వారా అనుసంధానిస్తుందని చెప్పారు. ప్రభుత్వ సేవలు, ఔషధాలు, అత్యవసర సహాయం అవసర సమయంలో నిర్దిష్ట ఇంటికే పంపించడం సాధ్యమవుతుందని తెలిపారు. రాష్ట్రంలో వెయ్యి కిలోమీటర్ల తీరరేఖ వెంబడి, ప్రతి 50 కిలోమీటర్లకు ఒకటి చొప్పున 20 పోర్టుల నిర్మాణం చేపడతామని వివరించారు. దీని ద్వారా వాణిజ్య సామర్థ్యం గణనీయంగా పెరుగుతుందన్నారు. రాష్ట్రంలోని ప్రధాన జనాభా కేంద్రాలకు ఒక గంట దూరంలో 14 నుంచి 15 విమానాశ్రయాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అత్యంత కీలకమైన కొలకతా - చెన్నై రైలు మార్గాన్ని రెండు లైన్ల నుంచి నాలుగు లైన్లుగా విస్తరించనున్నామని చెప్పారు. ఇవన్నీ ఆంధ్రప్రదేశ్‌ను 2047 నాటికి దేశంలో మొదటి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలన్న దీర్ఘకాలిక ఆర్థిక దృష్టిని బలపరుస్తాయని పేర్కొన్నారు. గత సంవత్సరంలో రాష్ట్రం 21 శాతం జీఎస్టీ వృద్ధిని నమోదు చేసిందన్నారు. తలసరి ఆదాయాన్ని రూ.2.7 లక్షల నుంచి రూ. 65 లక్షలకు పెంచడానికి 15 శాతం వార్షిక వృద్ధిని లక్ష్యంగా చేసుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఫిక్కి అధ్యక్షుడు, ఎమామీ లిమిటెడ్ వైస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ హర్ష వర్ధన్ అగర్వాల్ మాట్లాడుతూ ఏపీని వ్యవసాయ ఆధారిత రాష్ట్రం నుంచి డిజిటల్ పాలనకు ఆదర్శంగా మార్చారన్నారు. రాష్ట్ర ఆర్థిక వృద్ధి రేటు 8.1 శాతం ఉండగా, మొత్తం ఆర్థిక పరిమాణం సుమారు రూ.16 లక్షల కోట్లకు చేరిందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ 'భారతదేశానికి అన్నపూర్ణ'గా కొనసాగుతూనే.. అమరావతిలో భారత్‌లో మొట్టమొదటి క్వాంటం వ్యాలీ టెక్ పార్క్ స్థాపన ద్వారా క్వాంటం కంప్యూటింగ్‌కు అంకురార్పణ చేశారన్నారు. ఇండస్ట్రియల్ పాలసీ 4.0, ఎంఎస్‌ఎంఈ పాలసీ 4.0, క్లీన్ ఎనర్జీ పాలసీ 4.0 వంటి అభివృద్ధి కార్యక్రమాల్లో ఫిక్కి పూర్తిస్థాయిలో సహకరిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఫిక్కీ వైస్ ప్రెసిడెంట్, ది సాన్మార్ గ్రూప్ ఛైర్మన్ విజయ్ శంకర్ మాట్లాడుతూ తన రాజకీయ జీవితంలో రెండు రాష్ట్రాలను అభివృద్ధి చేసి, రెండు రాజధానులను నిర్మించిన అరుదైన ఘనత చంద్రబాబునాయుడుదేనని ప్రశంసించారు. అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారని చెప్పారు. రాష్ట్రం 15 శాతం జీఎస్డీపీ వృద్ధి సాధించాలని, 2047 నాటికి దేశంలోనే అత్యుత్తమ రాష్ట్రంగా మారాలన్న లక్ష్యానికి ఫిక్కి పూర్తిగా మద్దతు ఇస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఫిక్కి ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఛైర్మన్, ఎన్‌ఎస్-ఎల్ గ్రూప్ ఛైర్మన్ ఎం ప్రభాకర్ రావు మాట్లాడుతూ 175 నియోజకవర్గాలలో ఎంఎస్‌ఎంఈ పార్కులు స్థాపించడం, యువతను వ్యవసాయేతర రంగాలలో ప్రోత్సహించేందుకు రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్లను ఏర్పాటు చేయడం వంటి ప్రతిష్టాత్మక కార్యక్రమాలను ప్రస్తావించారు. విజయవాడలో జరిగిన జపాన్ కనెక్ట్ సమ్మిట్ ద్వారా ఫిక్కి ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ అంతర్జాతీయ భాగస్వామ్యాలను, ముఖ్యంగా ఇండో-జపాన్ సంబంధాలను మరింత బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించిందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా షిప్ బిల్డింగ్, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ రంగాల్లో అవకాశాలు వెలుగులోకి వచ్చాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫిక్కి డైరెక్టర్ జనరల్ జ్యోతి విజ్ తదితరులు పాల్గొన్నారు. మరింత సమాచారానికి దయచేసి సంప్రదించండి : 9963980259/ 9985310069

# సుపరిపాలనలో తొలి అడుగు వేశాం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** సుపరిపాలనలో తొలి అడుగు వేశామని ఇచ్చిన హామీలన్నీ పద్ధతి ప్రకారం నిలబెట్టుకుంటూ అందరి మనసులను గెలవాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి ఐటి ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ రియల్ టైం గవర్నెన్స్ శాఖ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కృష్ణా విశ్వవిద్యాలయంలో జరిగే స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు బుధవారం ఉదయం నగరానికి విచ్చేసిన నేపథ్యంలో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కు నగరంలోని మూడు స్తంభాల సెంటర్ వద్ద ఘన స్వాగతం లభించింది. రాష్ట్ర కార్మికులు, కర్మాగారాలు బాయిలర్లు బీమా వైద్య సేవల శాఖ మంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్, రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఏపీఎస్ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి, పెనమలూరు, పెడన గుడివాడ, పామర్రు శాసనసభ్యులు బోడే ప్రసాద్, కాగిత కృష్ణ ప్రసాద్, వెనిగండ్ల రాము, వర్ల కుమార రాజా, డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ, రాష్ట్ర మంత్రి లోకేష్ కు మర్యాద పూర్వకంగా పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. తల్లికి వందనం పథకం మహిళా లబ్ధిదారులు బడికి వెళ్లే ప్రతి బిడ్డకు, ఓట్ల కోసం కాదు పిల్లల భవిష్యత్తుకు బాసటగా, ప్రతి బిడ్డ చదవాలి రాష్ట్ర భవిష్యత్తు ప్రగతి బావుట, రేపటి తరాల తలరాతకు తోడుగా తల్లికి వందనం అంటూ ప్రకార్డులను పట్టుకుని పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ మీ ఇంటికి వస్తానని, మీతో సావధానంగా మాట్లాడతానాని, గత సంవత్సరం మేము ఎలా అధికారంలోకి వచ్చాము వివరిస్తామన్నారు.ఇప్పుడు కొన్ని కార్యక్రమాలు చేశామని, ఇంకా చేయవలసిన కార్యక్రమాలు చాలా ఉన్నాయన్నారు. ప్రజలందరూ కలిసి మమ్మల్ని బంపర్ మెజారిటీతో గెలిపించారని, దేశంలో ఎక్కడా రాని విధంగా 94% సీట్లు గెలిపించిన ఘనత ప్రజలదేనన్నారు. ఇది పార్టీల విజయం కాదని ప్రజల విజయమని ప్రకటించారు.గత ప్రభుత్వ హయాంలో తనపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులతో సహా 23 కేసులు పెట్టారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అకారణంగా 54 రోజుల పాటు జైలులో ఉంచారన్నారు. ఎంతో నమ్మకంతో మమ్మల్ని గెలిపించారని మీ మనసు గెలుచుకో వడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.అహర్నిశలు మీ భవిష్యత్తు బాగుండాలని ఆలోచిస్తున్నామన్నారు. నిరుద్యోగ యువత కోసం మెగా డీఎస్సీ ప్రకటించి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తున్నామన్నారు. సూపర్ సిక్స్ లో భాగంగా తల్లికి వందనం పథకం కింద ఇంట్లో బడికి పోయే బిడ్డలు ఎంతమంది ఉంటే అందరికీ ఆర్థిక సహాయం అందిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కూడా త్వరలో అమలు చేస్తామన్నారు. దీపం పథకం కింద 2 కోట్ల ఉచిత గ్యాస్ సిలిండర్లను అందజేశామని, మహిళల అభిప్రాయాలను తెలుసుకున్న తర్వాత గ్యాస్ సిలిండర్లు తీసుకున్న తీసుకోకపోయినా ప్రభుత్వం ఇచ్చే రాయితీని వారి బ్యాంకు ఖాతాలోనే జమ చేసేందుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. ఒక పద్ధతి ప్రకారం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నిలబెట్టుకుంటూ వస్తున్నామన్నారు. తొలి ఏడాదిలో గుంతలు పడిన రహదారులన్నిటిని పూడ్చి బాగుపరిచామన్నారు. ఇప్పుడు తొలి అడుగు మాత్రమే వేసామని ఇంకా చేయవలసిన కార్యక్ర మాలు చాలా ఉన్నాయని వాటన్నిటినీ అహర్నిశలు కష్టపడి ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటూ సుపరిపాలన అందిస్తామన్నారు. అందరూ ప్రశాంతంగా హాయిగా జీవనం సాగించేందుకు తమ ప్రభుత్వం భరోసా ఇస్తుందన్నారు. గడ చిన ప్రభుత్వ హయాంలో అటువంటి పరిస్థితి లేదన్నారు.తన రాక ఆలస్యమై నందుకు అందరూ క్షమించాలని అందరూ పొద్దునేవచ్చి ఆశీర్వదించిలోలకు అందరికీ రుణపడి ఉంటానన్నారు.తల్లికి వందనం పథకం కింద కేవలం మహిళలకు డబ్బులు ఇవ్వడమే కాదని మహిళలను గౌరవించడం తమ ప్రభుత్వ ధ్యేయం అన్నారు. ఇందులో భాగంగానే వచ్చే జూలై 5 వ తేదీన తల్లిదండ్రులు విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థుల భవిష్యత్తు ఎలా ఉండాలి అనే విషయం పైన చర్చించేందుకు సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. మహిళలందరి దగ్గర ఆశీర్వాదం తీసుకోవాలన్నదే తమ ప్రభుత్వ ఆశయమని అన్నారు.ప్రభుత్వం ఎన్ని చట్టాలు తెచ్చినా సమాజంలో మార్పు రానిదే సాధ్యం కాదన్నారు. మహిళలను, ఆడబిడ్డలను గౌరవించడంపై సమాజంలో మార్పు రావాలంటే మొదట మన ఇంటి నుండే మార్పు మొదలు కావాలన్నారు. ఇంట్లో వాడే భాష మారాలన్నారు. మహిళలను గౌరవించడం తాను తీసుకొస్తానని ఈ కార్యక్రమం పాఠశాల స్థాయి నుండి ప్రారంభిస్తామన్నారు. ఈ అంశాన్ని ఎంతో బాధ్యతగా ముందుకు తీసుకెళ్తామన్నారు. తనకు 24 సం.ల వయసులోనే బ్రహ్మణి తో పెళ్లయిందని తాను, బ్రహ్మణి ఇంట్లో పనులు సమానంగా చేసుకుంటామన్నారు. ఆమె సహకారం లేనిదే తాను ప్రజాసేవ చేయలేనన్నారు. అంతకు మునుపు రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఇంటిలో ఎంత మంది బడికి వెళ్లే పిల్లలు ఉంటే చెప్పిన మాట ప్రకారం అంతమందికి తల్లికి వందనం పథకం కింద ఆర్థిక సహాయం అందించామన్నారు. రాష్ట్ర మంత్రి నారా లోకేష్ తొలిసారిగా నగరానికి విచ్చేసిన సందర్భంగా ప్రజలు ముఖ్యంగా మహిళలు అపూర్వ స్వాగతం పలికినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్రావునిద్రం నేతృత్వంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, మాజీ ఉపసభాపతి బూరగడ్డ వేదవ్యాస్, డిఇఓ పివిజె రామారావు మెప్మా పీడీ సాయిబాబా ఆర్డిఓ మచిలీపట్నం ఆర్డిఓ కే స్వాతి, మున్సిపల్ కమిషనర్ కే బాపిరాజు, స్థానిక నాయకులు కుంచే నాని తదితర అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

# బూరగడ్డ వేదవ్యాస్‌ని రాష్ట్రస్థాయి పదవిలో నియమించాలి

## జై కాపు సేన రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఉభయ తెలుగు రాష్ట్రాల డిప్యూటీ స్పీకర్ గా, మల్లేశ్వరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యునిగా కృష్ణ జిల్లా లో అనేక కార్యక్రమాలు నిర్వహించి కూటమి ప్రభుత్వం ఏర్పాటుకు విశేష కృషి చేసిన బూరగడ్డ వేదవ్యాసు కు గౌరవప్రదమైన రాష్ట్రస్థాయి పదవిని కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ జై కాపు సేన లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ను డిప్యూటీ స్పీకర్ పవన్ కళ్యాణ్ ను కోరారు. బుధవారం మచిలీపట్నంలో విలేకరులతో మాట్లాడుతూ నీతి నిజాయితీతో కూడిన రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన బూరగడ్డ వేదవ్యాసు తండ్రి బూరగడ్డ నిరంజన్ రావు శాసనసభ్యులుగా ప్రజల మనల్ని పొందాలని బాలాజీ గుర్తు చేశారు. గత మల్లేశ్వరం నేడు పెడన నియోజకవర్గం శాసనసభ్యునిగా ఉభయ తెలుగు రాష్ట్రాల డిప్యూటీ స్పీకర్ గా నిజాయితీ కలిగిన రాజకీయ నాయకుడిగా బూరగడ్డ వేదవ్యాస్కి రాష్ట్రస్థాయిలో సముచిత స్థానం కల్పించాలని జై కాపుసేన డిమాండ్ చేస్తున్నట్లు బాలాజీ తెలియజేశారు. గత ఏడాది జరిగిన ఎన్నికలలో మచిలీపట్నం శాసనసభ్యులు కొల్లు రవీంద్ర ని పెడన శాసనసభ్యునిగా ఎన్నికైన కాగిత కృష్ణ ప్రసాద్ కు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాల సౌరీ కి మద్దతు పలికి వారి విజయానికి కృషి చేసిన వేదవ్యాసు కు ఎమ్మెల్సీ గాని లేదా రాష్ట్రస్థాయి కార్పొరేషన్ పదవి గాని అప్పగించాలని బాలాజీ కోరారు. మచిలీపట్నం బార్ అసోసియేషన్ సభ్యులుగా కూడా వేదవ్యాస్ అన్ని పదవులకు అర్హులేనని బాలాజీ అన్నారు. పార్టీ గెలుపు కోసం కృషి చేసిన సీనియర్ నాయకులను ఏడాది దాటిన గుర్తించకపోవడం అత్యంత బాధాకరమని బాలాజీ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కాపు సంఘీలలో ఇతర కులస్తులలో అభిమానులు కలిగిన వేదవ్యాస్ కు పదవి ఇవ్వటం ద్వారా కాపులకు గుర్తింపు ఇచ్చినట్లేనని బాలాజీ పేర్కొన్నారు. రాజకీయ అనుభవం విద్యావేత్త అయినా వేదవ్యాస్ సేవలు రాష్ట్రానికి అవసరమని బాలాజీ అన్నారు. రాబోయే స్థానిక సంస్థల గ్రామపంచాయతీ, మండల, జిల్లా పరిషత్ కార్పొరేషన్ ఎన్నికలలో వేదవ్యాస్ పాత్ర ఎంతో కీలకమైందని బాలాజీ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి తక్షణమే స్పందించి జై కాపుసేన అభ్యర్థనను పరిగణలకు తీసుకోవాలని బాలాజీ కోరారు. రాష్ట్రంలోని 13 జిల్లాలలో కాపు నాయకులకు పదవులు ఇవ్వాలని బాలాజీ డిమాండ్ చేశారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఒక వరం లాంటిది

**ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)**

**30 మంది లబ్ధి దారులకు రూ.24 లక్షల 28 వేల రూపాయాల చెక్కుల అందజేత**



**విజయవాడ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం లాంటిది. అనారోగ్యం బారిన పడి వైద్య చికిత్సలు చేయించుకున్న బాధితులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో తక్షణం అందిస్తున్న సీఎంఆర్ఎఫ్(సీఎం రిలీ ఫ్ ఫండ్) చేయూతగా నిలుస్తుందని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. గురునానక్ కాలనీ లోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో బుధవారం సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన రూ.24 లక్షల 28 వేల రూపాయాల విలువ గల చెక్కులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పంపిన లేఖను లబ్ధిదారులకు ఎంపి కేశినేని శివనాథ్ అందజేయటంతో పాటు లబ్ధిదారులందరితో ఎంపీ కేశినేని శివనాథ్ ప్రత్యేకంగా మాట్లాడారు. విజయవాడకి చెందిన యర్రం శెట్టి వెంకటేశ్వరరావుకి క్యాన్సర్ వైద్య చికిత్స నిమిత్తం మంజూరైన రూ.8 లక్షలు, వేమారెడ్డి రామిరెడ్డి రూ.2 లక్షల 50 వేలు, కె.లక్ష్మమ్మ రూ.ఒక లక్ష ఇరవై వేలు, కె.వరలక్ష్మీ రూ.60 వేలు విలువ గల ఎల్.వో.సి పత్రాలను అందజేయగా, గద్దె అప్పాయ్య కు రూ.35 వేలు, అల్లా నాగమల్లేశ్వరరావు కి రూ.44,924, పి. అచ్చమ్మ కి 46,741, పి.రమణమ్మ కి 51,795, వాడపల్లి సత్యం కు రూ.68,795, జి.సాయి పూజిత రూ.40,820, సయ్యద్ బహదూర్ రూ.47, 642, కె.అంజనరావు రూ.23,400, కె.రామస్వామి రూ.49, 625, కె.శ్రీదేవి రూ.38,700, షకీలా బేగం రూ.4,21,593, షేక్ అబ్దుల్ నబీ రూ.40,350, సామినేని చిట్టెమ్మ రూ.37,378, పి.శ్రీనివాసరావు రూ.56,485, తాతా పద్మావతి రూ.27, 493, గద్దె వెంకటేశ్వర రెడ్డి 31,377, షేక్ ఆఫియా అంజుమ్ రూ.30,786, పి.నాగరాజు రూ.25,000, బి.పాలయ్య రూ.60 వేలు, వల్లభనేని శ్రీలక్ష్మీ రూ.45,541, ఎమ్.శంకరరావు రూ.61,572, పి.కమలాకర్ రూ.25,166, మహ్మద్ అస్మా రూ.43,786, లక్కిరెడ్డి నాగేంద్రమ్మ రూ.44,048, కె.స్వాతి రూ.70 వేలు, ఆర్.లక్ష్మీ ప్రతిమ రూ.40 వేలు, సి.హెచ్. రామారావు రూ.40 వేలు, కె.సత్యవతి రూ.40,786 చెక్కులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు సుపరిపాలనలో రాష్ట్రంలో ప్రజలందరూ సంతోషంగా వున్నారన్నారు. లబ్ధిదారులకు సకాలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందే విధంగా చర్యలు తీసుకున్న సీఎం చంద్రబాబుకి ధన్యవాదాలు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్.వో.సి పత్రాలు అందుతున్నాయన్నారు. ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా ఈ ఏడాదిలో 145 మందికి దాదాపు కోటి 85 లక్షల రూపాయల చెక్కులు అందజేయటం జరిగిందన్నారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా ఎన్డీయే కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, ఎన్టీఆర్ జిల్లా మైనార్టీ సెల్అధ్యక్షుడు కరీముల్లా, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎస్.ఎమ్. ఫైజాన్, ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పరిశపోగు రాజేష్ (దళితరత్న), టిడిపి నాయకులు సంకె విశ్వనాథంలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిరంకుశ ధోరణిని ప్రజలలో ఎండగట్టండి

**నాయకులు, కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యే కైలే పిలుపు**



**పామర్రు జూన్ 25 మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం గత ఏడాదిగా అవలంబిస్తున్న నిరంకుశ ధోరణిని, అలాగే ఎన్నికల ముందు ఇచ్చిన మోసపూరిత వాగ్దానాలను ప్రజలలో ఎండగట్టాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, పామర్రు మాజీ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పామర్రు వైయస్సార్సీపీ కార్యాలయంలో బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన పామరు టౌన్ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. పామర్రు టౌన్ లో పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. ప్రజా వ్యతిరేక ప్రభుత్వ విధానాలను ప్రజలకు వివరించడం ద్వారా వారిని చైతన్యపరచి పార్టీని పటిష్ట పరచాలని విజ్ఞప్తి చేశారు.

ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి తగు సూచనలు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీపీ దాసరి అశోక్ కుమార్, వైస్ ఎంపీపీలు ఆరుమళ్ళ రమాదేవి, ఆరేపల్లి శ్రీనివాసరావు, ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు, ఎంపిటీసీ సభ్యులు తాడిశెట్టి శ్రీనివాసరావు, పార్టీ సీనియర్ నాయకుడు ఆరుమళ్ళ శ్రీనాథ్ రెడ్డి, టౌన్ అధ్యక్షుడు నందిపాటి సురేష్ రెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం పార్టీ కార్యాలయంలో వివిధ మండలాలకు సంబంధించిన నాయకులు, కార్యకర్తలను కలిసి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని, వారి సమస్యలు విని వాటి పరిష్కారానికై కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

# కంచికచర్లలో అధ్వానంగా అంతర్గత రోడ్లు



**ఇబ్బందుల్లో పాలచారులు విద్యార్థులు**

**పట్టించుకోని పంచాయతీ అధికారులు**

**కంచికచర్ల జూన్ 25 మేజర్ న్యూస్ :** స్థానికంగా అంతర్గత రోడ్లు అధ్వానంగా తయారయ్యాయి. మురుగునీరు రోడ్లపై పారటం సర్వసాధారణం అయిపోతుంది. స్థానిక విజయ రాణి కాన్వెంట్ లే దారిలో రోడ్డుపై మురుగు నీరు పారుదలవుతోంది. ఈ మురికి నీటిలో పాఠశాలకు విద్యార్థిని విద్యార్థులు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. పేరుకు మేజర్ పంచాయతీ అయినా పారిశుధ్యం పడకేసింది. కొన్ని ప్రదేశాలలో ఇళ్ల మధ్యలోనే చెత్తాచెదారం వ్యర్థపదార్థాలు నిత్యం దర్శనమిస్తూనే ఉంటాయి. పారిశుధ్య కార్మికులు ఉన్నా కాలవలు తీయడానికి సంబంధించిన పరికరాలు సామాగ్రి ఉన్నా కాలవల్లో పేరుకుపోయిన మురికి మాత్రం అలాగే ఉంటుంది. కంచికచర్లలో ప్రధానమైన విజయరాణి కాన్వెంట్ కి వెళ్లేదారి మురికినీటితో నిండిపోయి ఉంది. ఈ దారి గుండా నిత్యం వందలాది మంది స్కూల్ పిల్లలు వాళ్ళ తల్లిదండ్రులు స్కూల్ కి వెళ్తూ ఉంటారు. ఈ మురికి నీటిలో నడుచుకుంటూ వెళ్లడం వల్ల స్కూల్ పిల్లలకు వ్యాధులు సోకే ప్రమాదం ఉంది అని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఇటీవల కాలంలో జిల్లా కలెక్టర్ ఒక ప్రభుత్వ కార్యక్రమంకు వస్తున్నారని ప్రభుత్వ కార్యాలయం యుద్ధ ప్రాతిపదికన శుభ్ర పరిచారు. అదేవిధంగా కలెక్టర్ ఒకసారి ఈ విజయ రాణి కాన్వెంట్ ని కూడా సందర్శిస్తే బాగుండు అని ప్రజలు కోరుకుంటున్నారు. అంతేకాకుండా స్థానిక కాలనీలలో అంతర్గత రోడ్ల పరిస్థితి మరింత అధ్వానంగా ఉన్న పంచాయతీ అధికారులు కనీసం పట్టించుకోకపోవడం శోచనీయం. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు పారిశుద్యం డ్రైనేజీ వ్యవస్థను పట్టించుకోకపోతే ప్రజలు అంటువ్యాధుల బారిన పడే ప్రమాదం పొంచి ఉందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## కొలెస్ట్రాల్ నియంత్రణకు సహాయపడే ఆహారాలు



**విజయవాడ మేజర్ న్యూస్ :** గుండె జబ్బులు, అధిక రక్తపోటు వంటి జీవనశైలి వ్యాధులను నివారించడానికి కొలెస్ట్రాల్‌ను నియంత్రించడం అత్యంత కీలకం. కొలెస్ట్రాల్‌ను సమర్థవంతంగా నిర్వహించడానికి, సమతుల్య ఆహారాన్ని తీసుకోవడం చాలా ముఖ్యం. బాదం, ఓట్స్, తృణధాన్యాలు, పండ్లు, కూరగాయలు వంటి ఆహారాలను డైట్ లో చేర్చుకోవడం కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడం వీలవుతుంది. ఆహారంతో పాటు, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం కూడా చాలా అవసరం అని న్యూఢిల్లీలోని మాక్స్ హెల్త్‌కేర్‌లో డైటెటిక్స్ రీజినల్ హెడ్ రితికా సమద్దర్ పేర్కొన్నారు. బాదం, తృణధాన్యాలు, ఓట్స్, పండ్లు, వెల్లుల్లిలను రోజువారీ ఆహారంలో చేసుకోవాల్సి ఉందని, ఆరోగ్యకరమైన కొలెస్ట్రాల్ స్థాయిలను నిర్వహించడంలో ఇవి సహాయపడతాయని వివరించారు. ఆరోగ్యకరమైన ఆహారాన్ని స్వీకరించడంతో పాటు, క్రమం తప్పకుండా వ్యాయామానికి ప్రాధాన్యత ఇవ్వడం గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కీలకమని రితికా సమద్దర్ సూచించారు.

## ప్రపంచ ఆరోగ్య సంస్థ హాని నిరోధక తగ్గింపు మార్పు భారతదేశాన్ని అసమానంగా దెబ్బతీస్తోంది

**విజయవాడ మేజర్ న్యూస్ :** పొగాకు హాని తగ్గింపుకు వ్యతిరేకంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇటీవల చేసిన విధాన మార్పు దశాబ్దాలుగా కొనసాగుతున్న విధానాలకు విరుద్ధంగా ఉండటమే కాకుండా భారతదేశం వంటి దేశాలకు అసమానంగా హాని కలిగిస్తుందని సిపిపిహెచ్ఆర్‌పి హెచ్చరించింది. ఇది పొగాకు కన్నా ఎక్కువ.. ఇది సార్వభౌమాధికారం, సైన్స్, ప్రాణాలను కాపాడటం గురించి అని సిపిపిహెచ్ఆర్‌పి ఎగ్జిక్యూటివ్ కోఆర్డినేటర్ నాన్సీ లూకాస్ నొక్కిచెప్పారు. 'భారతదేశం వెనక్కి తగ్గాలి. హాని తగ్గింపుపై ఆధారాలను విస్మరించే దాత ఆధారిత అజెండాలను తిరస్కరించాలని మేము భారత విధాన నిర్ణేతలను కోరుతున్నాము. బదులుగా, సురక్షితమైన నికోటిన్ ఉత్పత్తులను పొందేందుకు, ఆవిష్కరణలను కొనసాగించేందుకు, జీవనోపాధిని రాజీ పడకుండా ప్రజారోగ్యాన్ని రక్షించడానికి మద్దతు ఇచ్చే సైన్స్ ఆధారిత, వినియోగదారు కేంద్రీకృత విధానాలను భారతదేశం సమర్థించాలి' అని సూచించారు.

## సిఆర్ఐ సోలార్ కు రూ. 210 కోట్ల విలువైన బహుళ రాష్ట్రాల ఆర్డర్లు

C.R.I. PUMPS
Pumping trust... Worldwide.

**విజయవాడ మేజర్ న్యూస్ :** సిఆర్ఐ పంప్స్ యొక్క ఒక విభాగం, పునరుత్పాదక ఇంధన ఆధారిత నీటి పరిష్కారాలలో అగ్రగామిగా ఉన్న సిఆర్ఐ సోలార్, 6,894 సౌర పంపింగ్ సిస్టమ్ సరఫరా, వ్యవస్థాపన, నెలకొల్పడం కోసం మహారాష్ట్ర ఎనర్జీ డెవలప్‌మెంట్ ఏజెన్సీ, హర్యానా రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ ఏజెన్సీ, పంజాబ్ ఎనర్జీ డెవలప్‌మెంట్ ఏజెన్సీ నుండి రూ. 210 కోట్ల విలువైన గణనీయమైన ఆర్డర్లను సంపాదించింది. ప్రతిష్ఠాత్మకమైన ఈ ఆర్డర్లు భారతదేశ వ్యవసాయ ఆధారిత ప్రాంతాలలో సుస్థిరమైన నీటిపారుదల మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి ఒక సంఘటితమైన ప్రయత్నాన్ని సూచిస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ పునరుత్పాదక ఇంధన, వ్యవసాయ ఉత్పాదకత లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడానికి చేయూత ఇవ్వడంలో సిఆర్ఐ యొక్క పెరుగుతున్న పాత్రను ఈ నిమగ్నతలు నొక్కి చెబుతున్నాయి.

## సీఎం సహాయనిది పేదలకు వరం



**గన్నవరం, జూన్ 25, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయనిది పేదరోగుల పాలిట వరంగా మారిందని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. గన్నవరం నియోజకవర్గంలోని ఇరువురు రోగులకు వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధినుండి మంజూరు చేయించిన ఎల్ఓసిలను ఆయన అందజేశారు. మంగళవారం రాత్రి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఉంగుటూరుకు చెందిన అంబటి రంగారావుకు రూ.70 వేలు, గన్నవరం వాసి నాగసూరి లక్ష్మీ నాంచారయ్యకు రూ.2.75 లక్షల ఎల్ఓసిలను రోగుల కుటుంబ సభ్యులకు వెంకట్రావు అందజేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ పేద రోగులకు సత్వర, కార్పొరేట్ వైద్యం అందించేందుకు సీఎం సహాయనిధి ద్వారా నిధులు మంజూరు చేయిస్తున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని రోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.



## వైభవంగా స్వామివారి చందనోత్సవం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వేకనూరులో కొలువైన ఉషా పద్మినీ సమేత సూర్య నారాయణ స్వామి ఆలయంలో అమావాస్య పుణ్య తిధి ని పురస్కరించుకుని సూర్య దేవుడికి బుధ వారం చందనోత్సవాన్ని నిర్వహించారు. స్వామిని చందనముతోను వివిధ రకాల పూలదండలతోనూ అలంకరించి పూజలు చేశారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో లోక కళ్యాణార్థం గ్రామస్తుల ఆయురారోగ్యాల కోసం ఆదిత్య హోమం, మృత్యుంజయ హోమాలను వ్యవస్థాపక అధ్యక్షులు తుంగల వసంతరావు, ఇందిర దంపతులు చేశారు. వైఖానస ఆగమ పండితులు దీవి బాలకృష్ణ ఆచార్యులు నరసింహమూర్తి, పాకలపాటి రామచంద్రం రావు ల ఆధ్వర్యం లో హోమ క్రతువులను జరిపి పూర్ణాహుతిని చేశారు. ఈ సందర్భంగా వసంతరావు దంపతులు భక్తులకు అన్నసంతర్పణ చేయగా
ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.

## విద్యాభివృద్ధికి ప్రవాస భారతీయుడు పూర్ణచంద్రరావు కృషి అభినందనీయం



**పమిడిముక్కల జూన్ 25 మేజర్ న్యూస్:** గ్రామంలోని పాఠశాలలో విద్యాభివృద్ధికి ప్రవాస భారతీయులు మొవ్వ పూర్ణచంద్రరావు సహకారం అభినందనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. మండల పరిధిలోని పెనుమత్స గ్రామం లోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు గత 23 సం.లుగా ప్రతి సంవత్సరం నోటు పుస్తకాలు, డైరీలు, కాపీ రైటింగ్ పుస్తకాలు ఆయన దాతృత్వంతో అందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ ఏడాది కూడా ఒకటి నుండి 8వ తరగతి వరకు చదివే విద్యార్థులకు సంవత్సరం మొత్తానికి సరిపోయే విధంగా సుమారు 20 వేల రూపాయల వ్యయంతో నోటు పుస్తకాలు, డైరీలు, కాపీ రైటింగ్ పుస్తకాలు, జామెంట్రీ బాక్స్ లను అందజేశారు. విదేశాలలో ఉంటున్నప్పటికీ స్వంత ఊరి పై మమకారంతో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మొవ్వ పూర్ణచంద్రరావు ఆదర్శనీయులని పేర్కొంటూ ఆయన సేవలను కొనియాడారు. ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకుని విద్యార్థులు చదువుకుని ఉన్నత స్థితిలోకి వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దాత సోదరుడు మొవ్వ రామచంద్రరావు(రాము), పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.వి.ఎస్.ఎస్. ఫణి కుమార్, వేణుగోపాలరావు, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, పాగోలు కుమార్, నాగరాజు, నాగార్జున గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులకు అన్ని పత్రాలు కలిగి ఉండాలి
### ట్రాఫిక్ ఎస్ఐ నరేష్




**నందిగామ, జూన్ 25, మేజర్ న్యూస్:** వై జంక్షన్ వద్ద వాహనాలను ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ గురువారం తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహన దారులు సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని. మైనర్లకు వాహనాలను తల్లి, దండ్రులు ఇవ్వవద్దని అన్నారు. చట్టాలు కఠిన తరంగా ఉన్నాయని అన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే వారిపై చర్యలు ఉంటాయని అన్నారు.ద్విచక్ర వాహనాలు నడిపేవారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని కోరారు.హెల్మెట్ ధరించడం వల్ల రోడ్డు ప్రమాదలు జరిగినప్పుడు ప్రాణ నష్టం లేకుండా కాపాడుతుందని తెలిపారు. యువతలో మార్పు రావాలని, చాలామంది మొబైల్ మాట్లాడుతూ, ఫోన్లో పాటలు వింటూ, డ్రైవింగ్ చేస్తున్నారని, అలా చేస్తే మీరు ప్రమాద బారిన పడినట్లే అన్నారు.

# విద్యుత్ అడిషనల్ బిల్లుల మోత





A.P. Central Power Distribution Corporation Limited
Notice for Development Charges

From:
Deputy Executive Engineer
PEDANA

1. Inspection undertaken

2. Incriminating Points observed

| Contracted Load | Connected Load | Excess Load (rounded) |
| --- | --- | --- |
| 2.0 KW | 4.0 KW | 2.00 KW |

Deputy Executive Engineer
PEDANA

Copy Submitted To :
COPY TO AE PEDANA,JAO/SERO/PEDANA



### కూటమి ప్రభుత్వంపై నిప్పులు చెరుగుతున్న ప్రజలు

### మంగళ,శుక్రవారాల్లో విద్యుత్

### ఏడి అడిషనల్ చార్జీల మోతతో హడలిపోతున్న ప్రజలు

### రాష్ట్రంలో ఎక్కడా లేని అడిషనల్ మోత

### ఒక్క పెడనలో మాత్రమే ఎందుకు?

పెడన, మేజర్ న్యూస్ : విద్యుత్ అడిషనల్ లోడ్ బిల్లుల మోతల వల్ల పట్టణంలో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. చిన్నాచితక చిరు వ్యాపారులు ఈ అడిషనల్ చార్జీలో వసూళ్లు తో కూటమి ప్రభుత్వంపై నిప్పులు చెరుగుతున్నారు. కేవలం 2 వేలు వచ్చే కరెంటు బిల్లుకి 3500 జత చేసి 5500 విద్యుత్ బిల్లు చెల్లించాలని బిల్లులలో అదనపు లోడు చార్జి అని జత చేయడం వల్ల ఏమి చేయాలో పాలు పోక వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇది ఇలా ఉండగా అడిషనల్ లోడ్ చార్జీలు అనే మరొక రసీదు ఇచ్చి వెంటనే చెల్లించాలని చెప్పటంతో కనీసం వ్యాపారం చేసుకుని బ్రతికే పరిస్థితి కూడా లేదని తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. అంతేగాక ఇటీవల కొన్ని చిరు వ్యాపార దుకాణాలకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయడంతో ఇంతవరకు జీవితములో ఎన్నడూ రాని బిల్లులు రావడం వల్ల బ్రతికే పరిస్థితి కూడా లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అడిషనల్ లోడ్ బిల్లులు అని విద్యుత్తు ఏ ఈ, ఏ. డి,ఎల్ ఐ, లు పట్టణంలో విస్తృతంగా పర్యటిస్తూ చిరు వ్యాపారుల నడ్డి విరుస్తున్నారని పట్టణ ప్రజలు వాపోతున్నారు. ఒక చిన్న చిల్లర కొట్టు పెట్టుకుని కూల్ డ్రింక్స్ కోసం ఒక ఫ్రిడ్జ్ ఏర్పాటు చేసుకుంటే దానికి అదనపుల్లోడు అని చార్జీలో మోత మోగించడం వల్ల వ్యాపారాలు ఆపేసుకునే పరిస్థితి వస్తుందని అంటున్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి తమ బాధను తీర్చాలని వేడుకుంటున్నారు. అంతేగాక అడిషనల్ చార్జీల పేరుతో ఇచ్చిన బిల్లులు వెంటనే వాపస్ తీసుకోవాలని కోరుతున్నారు.

## స్వయం సహాయక బృందాల లబ్ధిదారులకు తృప్తి కాంటీన్‌కు రుణ మంజూరు లేఖ పంపిణీ



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నెల్లూరులో గౌరవ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఆద్వర్యంలో ప్రయోగాత్మకంగా ప్రారంభించిన తృప్తి క్యాంటీన్ కు, ప్రజల నుంచి ఆదరణ బాగుండడంతో విశాఖపట్నం, విజయవాడలో మరో నాలుగు క్యాంటీన్లు ప్రారంభించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. అందులో భాగంగా బుధవారం సాయంత్రం పంజా సెంటర్ వద్దగల షాది ఖానా దగ్గర తృప్తి క్యాంటీన్ ఏర్పాటు చేసుకునేందుకు స్వయం సహాయక బృందాల లబ్ధిదారులకు రుణ మంజూరు లేఖను పంపిణీ చేశారు అధికారులు. పట్టణ స్వయం సహాయక సంఘాల సభ్యుల ఉపాధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక వినూత్న కార్యక్రమాల్లో తృప్తి క్యాంటీన్ ఒకటి. బ్యాంకుల నుంచి సంఘాలకు పెట్టుబడి నిధి కింద రుణాలు అందించి వాటితో తృప్తి క్యాంటీన్లు ప్రారంభించాలన్నది పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ప్రణాళిక. విజయవాడలో 4 క్యాంటీన్లను త్వరలో ఏర్పాటు చేయనున్నారు. ఇందుకు సంబంధించి కంటెయినర్ల సమీకరణ, కిచెన్ ఎక్విప్మెంట్ మొదలగు ఏర్పాటు చేస్తున్నారు. ఒక్కో క్యాంటీన్ ఏర్పాటుకు రూ. 14.51 లక్షలు అవసరం అవుతుందని అంచనా. జనసమ్మర్థం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో నగరపాలక సంస్థకు చెందిన ఖాళీ స్థలంలో స్వయం సహాయక సంఘాల సభ్యుల ద్వారా వీటిని ఏర్పాటు చేయడము జరుగుతుంది. మిషన్ డైరెక్టర్ ఎన్.తేజ్ భరత్ మెప్మా, ఆంధ్రప్రదేశ్ వారు, విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని పంజా సెంటర్, షాదీఖానా సమీపంలోని తృప్తి క్యాంటీన్‌ను సందర్శించారు. భారత ఓవర్సీస్ బ్యాంక్, విజయవాడ ప్రాంతీయ కార్యాలయం ద్వారా తృప్తి క్యాంటీన్ ఎస్ హెచ్ జి మహిళా లబ్దిదారులకు ఋణ మంజూరు లేఖల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగరపాలక సంస్థ, ప్రాజెక్ట్ ఆఫీసరు (యు.సి.డి) పి. వెంకట నారాయణ, ఐఓబీ అధికారులు, మెప్మా అధికారులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోండి




**పెదపారుపూడి జూన్ 25 మేజర్ న్యూస్ :** వ్యవసాయ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులు నారుమడులు పోసే ముందు తగు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా మేలైన దిగుబడులను సాధించుకోవచ్చునని ఘంటసాల వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ పద్మావతి సూచించారు. మండల పరిధిలోని జమిదింటకుర్రు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ పద్మావతి మాట్లాడుతూ ముందుగా ధ్రువీకరించబడిన నాణ్యమైన విత్తనాలను సేకరించుకోవాలని సూచించారు. అనంతరం వాటిని శిలీంద్రనాసిక ఔషధాలతో శుద్ధి చేసుకోవడం ద్వారా నారుమడిలో విత్తనాలు నూరు శాతం మొలకెత్తుతాయన్నారు. అలాగే నీటి నిర్వహణ విషయంలో కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నారుమడిలో నీటి స్థాయి సమతుల్యంగా ఉండాలని, అధిక నీరు ఉన్నా, అసలు నీరు లేకపోయినా కూడా మొలకలకు హాని కలుగుతుందన్నారు. కావున రెండు నుంచి మూడు సెంటీమీటర్ల వరకు నీరు నిలవ ఉండేలా రైతులు చూసుకోవాలని కోరారు. మండల వ్యవసాయ అధికారి ఎస్. త్రినాధ ఆంజనేయరావు మాట్లాడుతూ రైతులు సేంద్రియ ఎరువులు వాడటం ద్వారా నేలను సారవంతం చేసుకోవాలని సూచించారు. ఆకుమడులు పెరిగాక 20 – 25 రోజుల తర్వాత మాత్రమే నాట్లు వేయాలని సూచించారు. నాట్లు వేసే ముందు చివరి నారు చివరి కొనలు తుంచడం ద్వారా ఆకు ముడత తెగులును నివారించుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువు రైతులు, గ్రామ పెద్దలు, గ్రామ వ్యవసాయ సహాయకులు, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు





## ఈ ప్రపంచంలో విద్య ఒక్కటే శక్తివంతమైన ఆయుధం

## నందివాడ ఎస్సై శ్రీనివాస్

**నందివాడ,మేజర్ న్యూస్:** నందివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నందివాడ ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో మత్తు మాదకద్రవ్యాల పై అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ చిన్నారి విద్యార్థులను భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని ట్రాఫిక్ రూల్స్ సైబర్ క్రైమ్ (1930) పోక్సో యాక్ట్ బాడ్ టచ్ విషయాలపై క్లుప్తంగా వివరించారు. మత్తు మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని అవి అలవాటు చేసుకున్న వారి జీవితాలు నాశనం అయ్యాయి. మత్తుకి అలవాటు పడితే మెదడు పని చేయడం మనేస్తుందని విద్యార్థులు వాటిపై అవగాహన చేసుకొని మరికొందరికి తెలియజేయాలి తద్వారా నిర్మూలన సులువు అవుతుంది. మీరు నిర్మూలనలో భాగస్వాములు అయి బాధ్యత గల పౌరులు అవుతారు. ఇంటి దగ్గర నుండి బయలుదేరి స్కూల్ కి వచ్చే మార్గంలో అనేకమైన వాహనాల మధ్య ప్రయాణం చేయాల్సి ఉంటుంది. మార్గానికి ఎడమవైపు రావాలని.. మీ ఇంట్లో నాన్న అన్నయ్య లకు హెల్మెట్ ధరించాలని మీరు గుర్తు చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ తప్పకుండా పాటించాలని సూచించారు. సైబర్ నేరగాళ్లు మీ యొక్క అకౌంట్లో డబ్బు వ్యక్తిగత విషయాలు దోచుకునేందుకు అనేకమైన మార్గాలలో తమను చేరుకుంటారని వ్యక్తిగత సమాచారాన్ని ఓటిపి,పాస్వర్డ్ వంటివి ఎవరికీ పంచుకోకూడదని గోప్యంగా ఉంచుకోవాలని తెలిపారు. ఎవరైన వ్యక్తి మిమ్మల్ని పట్టుకొనేందుకు అవకాశం ఇవ్వకూడదు. ఎవరైనా ముట్టుకొనే ప్రయత్నం చేస్తే ఇంట్లో అమ్మానాన్నలకు తెలియజేయండి. శరీర భాగాలలో ఎక్కడ పట్టుకోకూడదు అనే విషయాలు తెలుసుకొని మెలకువగా ఉండాలి. శరరీ భాగాలపై క్షుణ్ణమైన వివరణ ఇచ్చారు. పాఠశాల నుండి అన్ని విషయాల మీద అవగాహన చేసుకొని చురుకుగా ఉండాలన్నారు. ఇప్పటి నుండి చదువు మీద మక్కువ, కష్టపడితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు అని ఎస్ఐ శ్రీనివాస్ విద్యార్థులకు సూచించారు. విద్య ఉంటే ఏదైనా సాధించవచ్చున్నారు.

# నగరాభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే జాగ్రత్త!

**వైసీపీ కార్పొరేటర్లు టచ్ లోనే వున్నారు**

**టీడీపీ ఫ్లోర్ లీడర్ నెలిబండ్ల బాల**

**మున్సిపల్ కౌన్సిల్లో పాలకవర్గం వైసీపీ తీరును ఖండించిన ఎన్డీయే కూటమి కార్పొరేటర్లు**

**మంగళవారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ ను చీకటి రోజుగా ప్రకటన**

**త్వరలో గుణపాఠం చెబుతామని హెచ్చరిక**



**విజయవాడ మేజర్ న్యూస్ :** విజయవాడ నగరాభివృద్ధిని అడ్డుకోవాలనే దుర్దుద్దేశ్యంతో, సంఖ్య బలం వుందన్న అహంకారంతో మంగళవారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ లో వైసీపీ పాలక పక్షం వీర్రవిగింది. టేబుల్ ఎజెండా ( 88కె) ద్వారా ప్రవేశ పెట్టిన ప్రజాభివృద్ధి, నగరాభివృద్ధి తీర్మానాలను దురుద్దేశ్యంతో తిరస్కరించింది. మున్సిపల్ కౌన్సిల్ లో సంఖ్య బలం వుందని వైసీపీ పాలకపక్షం ఇష్టం వచ్చినట్లు చేస్తే....91 కె కింద ఎన్డీయే కూటమి కార్పొరేటర్లు త్వరలోనే అవిశ్వాస తీర్మానం పెట్టే అవకాశం త్వరలోనే వుంది...వైసీపీ కార్పొరేటర్లు టచ్ లో వున్నారంటూ టీడీపీ ఫ్లోర్ లీడర్ నెలిబండ్ల బాల వైసీపీ పాలక పక్షాన్ని హెచ్చరించారు. మంగళవారం విజయవాడ నగరపాలక సంస్థలో జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో అమరావతి అభివృద్ధితో పాటు విజయవాడ నగరాభివృద్ధి జరగాలన్న ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం సూచనలు మేరకు టేబుల్ ఎజెండా ద్వారా ప్రవేశపెట్టిన తీర్మానాలను వైసీపీ పాలకపక్షం తిరస్కరించటాన్ని ఖండిస్తూ టీడీపీ, ఎన్డీయే కూటమి కార్పొరేటర్లు బుధవారం ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో టీడీపీ ఫ్లోర్ లీడర్ నెలిబండ్ల బాల మాట్లాడుతూ త్వరలో వైసిసి పాలక పక్షానికి గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. మంగళవారం జరిగిన కౌన్సిల్ సమావేశాన్ని చీకటి రోజుగా అభివర్ణించారు. రాష్ట్ర ప్రభుత్వ సూచనలు మేరకు కార్పొరేషన్ అధికారులు 88 కె కింద పెట్టిన ప్రతిపాదనలన్నీ తిరస్కరించటాన్ని ఎన్డీయే కార్పొరేటర్లు తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. సగరాల కమిటీ కళ్యాణ మండపం కమ్యూనిటీ హాల్ ప్రతిపాదన, నగరవాసులకు తాగు నీరు అందించే ప్రతిపాదన, ప్రభుత్వ వైద్యశాలలో ఫుడ్ కోర్ట్ పెట్టాలనే ప్రతిపాదన తిరస్కరించటం వాళ్ల దుర్మార్గ ఆలోచనలకు నిదర్శనం అంటూ మండి పడ్డారు. 3,58,000 నీటి కనెక్షన్లు వుంటే 3 లక్షల 7 వేలకి నీటి కనెక్షన్లు ఇవ్వగా,. మిగిలిన 50 వేల ఇళ్లకు...తాగునీరు అందించేందుకు నీటి కనెక్షన్ ఇద్దామని డిపిఆర్ లు తయారు చేస్తే వాటిని తిరస్కరించి ప్రజలకు సురక్షిత తాగునీరు తాగే హక్కు లేదనే విధంగా అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు. నగరం లో 19 ప్రధానమైన రోడ్ లను పి పి పి విధానం లో ఇవ్వటానికి రూ.2 కోట్ల 77 లక్షలకు డిపిఆర్ పెడితే ఏ కారణం చెప్పకుండా తిరస్కరించటం వైసీపీ పాలక పక్షం అహంకారానికి నిలువెత్తు నిదర్శనమన్నారు. జగన్ ఏ విధంగా గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని ఏ విధంగా నాశనం చేశాడో, అదే విధంగా విజయవాడ నగరాన్ని అభివృద్ధికి దూరంగా చేయటానికి విజయవాడ కార్పొరేషన్ లో పాలక పక్షం ముందుకువెళుతుందన్నారు. అమరావతితో పాటు విజయవాడను అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకుంది. విజయవాడ నగరాభివృద్ధిని అడ్డుకోవాలనే దురద్దేశ్యంతో వైసీపీ వ్యవహరిస్తున్న తీరును కౌన్సిల్ అడ్డుకోవటమే కాదు. వ్యతిరేకించాము..త్వరలోనే వారికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. కార్పొరేటర్లు ముమ్మనేని ప్రసాద్, జాస్తి సాంబశివరావు, దేవిఅపర్ణ మాట్లాడుతూ ప్రజాసమస్యలను తిరస్కరించటమనేది వైసీపీ పాలకపక్షం అవివేకానికి నిదర్శమన్నారు.

జమైకా అపార్టమెంట్స్ వుంటున్న 480 కుటుంబాలకు మంచినీరు సరఫరా చేయాలని ఎమ్మెల్యేలు, ఎంపీల సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను కూడా తుంగలో తొక్కారన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో ఫుడ్ తీర్మానం తిరస్కరించటం వల్ల కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే కోటి రూపాయల నిధులు ఆగిపోవటం జరిగిందన్నారు.సుమారు పది నెలల పాటు కార్పొరేషన్ ఉద్యోగానికి రావటం లేదని కౌన్సిల్ లో కంప్లైంట్ పెడితే వైసీపీ లంచాలు తీసుకోని అతన్ని మళ్ళీ ఉద్యోగం లోకి తీసుకుంటాం అంటూ తీర్మానం చేయటం అవినీతి ఏ స్థాయిలో జరుగుతుందో అర్ధమౌతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర నిధులతో నగరాభివృద్ధి కోసం ఎంపీ కేశినేని శివనాథ్ అండర్ గ్రౌండ్ కోసం, వాటర్ సప్లై కోసం తీర్మానాలు, స్ట్రామ్ వాటర్ కోసం ఒక డిపిఆర్ తయారు చేయిస్తే వాటిని తిరస్కరించారు. శానిటరీ ఉద్యోగులకు ఇవ్వాల్సిన 96 లక్షల రూపాయల విలువగల సబ్బులు,బట్టలు ఇతర వస్తువులపై తీర్మానం పెడితే తిరస్కరించటం జరిగిందన్నారు. ఎంపీ, ఎమ్మెల్యేలు చేయాలనుకున్న అభివృద్ధి పనులకు ఎందుకు అడ్డుపడాలనుకుంటున్నారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. అభివృద్ధిని ఎందుకు కాదంటున్నారో ప్రజలకు కూడా సమాధానం చెప్పాల్సిన అవసరం వుందన్నారు.రాబోయే కాలంలో విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ లో ఒక సీటు కూడా గెలిచే పరిస్థితి వుండదన్నారు. వైసీపీ పాలక్ష పక్షం అధికారంలో వచ్చిన నాటి నుంచి చేసిన తీర్మానాలపై ఒక ఎంక్వైయిరీ కమిటీ వేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు,చెన్నుపాటి ఉషారాణి, కంచి దుర్గ, వల్లభనేని రాజేశ్వరి, మైలవరపు రత్నకుమారి, మహదేవా అప్పాజీ, చన్నగిరి రామ్మోహన్, ఉమ్మడి శెట్టి బహుదూర్, అత్తూలురి జయలక్ష్మీ పాల్గొన్నారు.



## ఎంపీతో బ్రిటీష్ డిప్యూటీ హైకమిషనర్ భేటీ

**విజయవాడ మేజర్ న్యూస్ :** విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) తో ఆంధ్రప్రదేశ్ బ్రిటీష్ డిప్యూటీ హైకమిషనర్‌గా వ్యవహరిస్తున్న బ్రిటీష్ డిప్యూటీ హైకమిషనర్ గారెత్ విన్ ఓవెన్ బుధవారం మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌కి విచ్చేసిన గారెత్ విన్ ఓవెన్‌ను ఎంపీ కేశినేని శివనాథ్ శాలువతో సత్కరించి కొండపల్లి బొమ్మను బహుకరించారు. ఈ సందర్భంగా కొండపల్లి బొమ్మల ప్రత్యేకతను గారెత్ విన్ ఓవెన్‌కు వివరించారు. అనంతరం వీరిద్దరూ వర్తమాన సామాజిక రాజకీయ, విద్య,ఉపాధి వంటి అంశాలపై మాట్లాడుకోవటంతో పాటు సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో పెట్టుబడుల అంశంపై కూడా చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనర్ రాజకీయ ఆర్థిక అంశాల సలహాదారు నళిని రఘురామన్, అకాడమిక్ ఓవర్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ సిఈవో అన్నే సుధీర్, డైరెక్టర్ అన్నే లక్ష్మీ తులసీ పాల్గొన్నారు.

## యూకేలో విదేశీ విద్యావకాశాలపై సహకరిస్తాం

**అకడమిక్ ఓవర్‌సిస్ కార్యాలయాన్ని సందర్శించిన బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గ్యారత్ ఓవెన్**



**విజయవాడ మేజర్ న్యూస్ :** విదేశాలలో ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలు పొందేందుకు నాణ్యమైన శిక్షణతో పాటు అత్యధిక వేతనశ్రేణి అందించేందుకు తమ సంస్థ కట్టుబడి ఉందని శాండ్ స్పేస్ టెక్నాలజీస్, అకడమిక్ ఓవర్‌సిస్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో అండ్ ఛైర్మన్ అన్నె సుధీర్ అన్నారు. పటమటలోని ఎన్‌టీఆర్ సర్కిల్‌లో ఉన్న సంస్థ కార్యాలయాన్ని బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గ్యారత్ ఓవెన్, ఆయన సలహదారు నళిని రఘురాం బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్యారత్ ఓవెన్ మాట్లాడుతూ, తాను సందర్శించిన ఎన్నో సంస్థలలో ఈ సంస్థ అందిస్తున్న సేవలు నాణ్యంగా ఉన్నాయని అభినందించారు. ప్రధానంగా యూకేలో విద్యా సంస్థల్లో ప్రవేశాల కోసం తమ సహాయసహకారాలు కూడా ఉంటాయన్నారు. ఈ సందర్భంగా విదేశీ ఉన్నత విద్య, ఐటీలో జరుగుతున్న అభివృద్ధి, పరిశోధనలపై సంస్థ యాజమాన్యంతో చర్చించారు. కార్యక్రమంలో శాండ్ స్పేస్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ అన్నె లక్ష్మీ తులసీ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద నిరోధక అవగాహన



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు అగ్ని ప్రమాదాలను నిరోధించడానికి ఎం.జి.రోడ్ లో ఉన్న స్వగృహ ఆహారాలు, మెట్రో షూ షో రూమ్, వర్తక భవనం, మర్కంటైల్ భవనం ను ఆకస్మిక తనిఖీ చేసారు వి యం సి సిబ్బంది. ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన నిరోధక చర్యలు, అగ్ని ప్రమాద నిరోధక పరికరాలను ఉపయోగించు విధానము, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మంటలను ఎలా అర్పాలి, ఎటువంటి పరికరాలను ఉపయోగించాలి, ఫైర్ స్ప్రింక్లర్స్, స్మోక్ డిటెక్టర్స్, ఎక్కడెక్కడ అమర్చాలి, వాటి వలన స్మోక్ అలారం ఎలా వస్తుంది, అగ్ని ప్రమాదం జరగకుండా కాంప్లెక్స్ చుట్టూ ఫైర్ సేఫ్టీ మెజర్స్ ఏమేం ఉండాలి వంటి విషయాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మల్యాద్రి, సిబ్బంది పాల్గొన్నారు.

...




## 26న ఉమ్మడి కృష్ణాజిల్లా ఫెన్సింగ్ జట్ల ఎంపికలు

**నందిగామ, జూన్ 25, మేజర్ న్యూస్:**ఉమ్మడి కృష్ణాజిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూన్ 26వ తేదీన వీరులపాడు మండలం పొన్నవరం లోని ఏకత్వ పబ్లిక్ స్కూల్ లోని ఇండోర్ హాల్‌లో చైల్డ్ (అండర్ 10), మినీ ( అండర్ 12) బాల బాలికల జిల్లా జట్ల ఎంపికలను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఫెన్సింగ్ సంఘ కార్యదర్శి నాగం సతీష్ బాబు తెలిపారు. చైల్డ్ (అండర్ 10 )కేటగిరీకి చెందిన బాల బాలికలు జనవరి 01వ తేదీ 2016 గాని తరువాత జన్మించిన వారు అర్హులని అన్నారు. మినీ (అండర్ 12 ) కేటగిరీకి చెందిన బాల బాలికలు జనవరి 1వ తేది 2014 గాని తరువాత జన్మించిన వారు అర్హులన్నారు. ఈ ఎంపికలకు ఉమ్మడి కృష్ణా జిల్లాలోని ఆసక్తిగల బాలబాలికలు ఫెన్సింగ్ అసోసియేషన్ వారి గుర్తింపు కార్డు, ఆధార్ జిరాక్స్, జనన ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలని కోరారు. ఎంపికైన క్రీడాకారులు జూన్ 29వ తేదీన ఉదయం నుండి విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో గల డిఎస్ఏ ఇండోర్ హాల్‌లో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. పూర్తి వివరాలకు ఉమ్మడి కృష్ణాజిల్లా ఫెన్సింగ్ సంఘం ప్రధాన కార్యదర్శి నాగం సతీష్ బాబుని ఈ నెంబర్ 95535 28888 ని సంప్రదించాలని కోరారు.

## మహిళా పాలిటెక్నిక్ ట్రైనింగ్ సెంటర్‌ను పరిశీలించిన కమిషనర్ లోవరాజు



**నందిగామ, జూన్ 25, మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టర్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన దిశా మీటింగ్‌లో ఎంపీ,శాసనసభ్యులు వార్లు ఈ జిల్లలో ప్రతిపాదించిన కేంద్రీయ విద్యాలయాలు త్వరితగతిన ప్రారంభించాలని ఆదేశించియున్నారు. దీనిలో భాగంగా నందిగామ పురపాలక సంఘ పరిధిలో గల తాత్కాలికముగా కేంద్రీయ విద్యాలయమును మహిళా పాలిటెక్నిక్ ట్రైనింగ్ సెంటర్‌లో ఏర్పాటు చేయుట జరిగినది. దీనిలో భాగంగా మునిసిపల్ కమిషనర్ జి.లోవరాజు క్షేత్ర స్థాయి పర్యటనలో ప్రస్తుత పరిస్థితిని పర్యవేక్షించి పై అధికారులకు నివేదించుటకు మధిర రోడ్డులో ఉన్న సెంటర్ ను బుధవారం పరిశీలించడమైనది. అంతేకాకుండా శాశ్వత భవనములు నిర్మించుటకు 2 సం.ల క్రితం ప్రతిపాదించిన స్థలములను కూడా సందర్శించారు. ఈ కార్యక్రమము మునిసిపల్ అసిస్టెం ట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె.ఫణి శ్రీనివాసరావు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 27న మహాత్మా గాంధీ, స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహాల ఏర్పాటుకు శంకుస్థాపన.



**గన్నవరం, జూన్ 25, మేజర్ న్యూస్ :** గన్నవరం నడిబొడ్డున ఉన్న గాంధీ బొమ్మ సెంటర్లో జాతిపిత మహాత్మా గాంధీ, తెలుగు వారి ఆరాధ్య దైవం స్వర్గీయ ఎన్టీఆర్ ల నూతన కాంస్య విగ్రహాల ఏర్పాటుకు శంకుస్థాపన చేయనున్నట్లు ఎండివో స్వర్ణలత తెలిపారు. ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాల మేరకు గన్నవరం గాంధీ బొమ్మ సెంటర్ నుండి పోలీస్ స్టేషన్ వరకు రహదారి విస్తరణ చేపట్టిన సంగతి పాఠకులకు తెలిసిందే. రహదారి విస్తరణలో భాగంగా గాంధీ బొమ్మ సెంటర్ ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు ఎన్టీఆర్ మహాత్మా గాంధీ విగ్రహాలను పక్కకు జరిపి కాంస్య విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. గాంధీ బొమ్మ సెంటర్లో ఈ విగ్రహాలకు దిమ్మల నిర్మాణానికి నెల 27వ తేదీ ఉదయం 9:30 గంటలకు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు చేతుల మీదుగా శంకుస్థాపన నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. గన్నవరం నియోజకవర్గ ప్రతిష్టను మరింత ఇనుమడింపజేసే విధంగా ఈ విగ్రహాల ఏర్పాటును అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో గన్నవరం నియోజకవర్గ ప్రజలు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రతి ఒక్కరూ పాల్గొనవలసిందిగా టీడీపీ నాయకులు పిలుపునిచ్చారు.

# సింగలూరు చెరువు భూమిని సర్వేచేసిన అధికారులు



### గ్రామ ఆస్తుల పరిరక్షణకు కదలిన సింగలూరు

### గ్రామస్తుల వినతితో సర్వేకు ఎంఆర్ఓ ఆదేశాలు

### 5.88 ఎకరాల మంచినీటి చెరువుకు హద్దులు

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** మండలంలోని సింగలూరు గ్రామ మంచినీటి చెరువు భూమిని బుధవారం సర్వే చేసారు. మంచినీటి చెరువునకు నీరు పెట్టే బోదె ప్రైవేటు భూమిలో వుండడం, సదరు రైతు ఆ బోదె గుండా చెరువుకు నీరు పెట్టేందుకు అభ్యంతరం పెట్టారు. దీంతో సింగలూరు గ్రామస్తులు మంచినీటి చెరువు భూమిని సర్వే చేయడంటూ పెట్టుకున్న అర్జీపై స్పందించిన గుడ్లవల్లేరు మండల రెవెన్యూ అధికారి బి.లోకరాజు సర్వే చేయవలసిందిగా ఆదేశించారు. ఎంఆర్ఓ ఆదేశాలపై మండల సర్వేయరు సుల్తానా బేగం తమ సర్వే సిబ్బందితో చంద్రాల విఆర్వో ఎస్. భాస్కరరావు, పంచాయతీ కార్యదర్శి సిహెచ్. రాజేష్, సింగలూరు గ్రామస్తుల సమక్షంలో 05.88 ఎకరాల విస్తీర్ణం గల సింగలూరు మంచినీటి చెరువు భూమికి సర్వే నిర్వహించి, హద్దులు నిర్ణయించారు. మంచినీటి చెరువు భూమి విస్తీర్ణం 07.00 ఎకరాల వరకూ వుండాలన్న సంశయం కొంతమంది గ్రామస్తులు వ్యక్తం చేయడంతో, రెవెన్యూ రికార్డుల దాఖలా 05.88 ఎకరాలు మాత్రమే ఉందని మండల సర్వేయరు సుల్తానా బేగం వివరిస్తూ ఫీల్డ్ మెజర్మెంట్ బుక్ దాఖలా చెరువు విస్తీర్ణం, చంద్రాల గ్రామ మ్యాప్ ను గ్రామస్తులకు చూపించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి రాజేష్ స్పందించి సర్వేయరు నిర్ణయించిన మంచినీటి చెరువు హద్దులలో సర్వే రాళ్ళతో స్థిరపరిచారు. ఈ సందర్భంగా సంఘ సేవకులు డాక్టర్ బండారు శ్యామ్ కుమార్, గ్రామస్తులు స్పందిస్తూ గ్రామ ఆస్తుల పరిరక్షణలో భాగంగా మంచినీటి చెరువు భూమికి సర్వే చేయించి హద్దులు ఏర్పరచుకున్నామని, ఫెన్సింగ్ కొరకు ముందస్తుగా తమ స్వంత ఖర్చులతో, దాతల సహకారంతో రేపటినుండి కాంక్రీటు స్థంభాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సర్వేలో మండల సర్వేయరు సుల్తానా బేగం, విఆర్వో ఎస్.భాస్కరరావు, పంచాయతీ కార్యదర్శి సిహెచ్. రాజేష్, గ్రామ సర్వేయర్ రవళి, సర్వే సిబ్బంది, సంఘసేవకులు డాక్టర్ బండారు శ్యామ్ కుమార్, ఉద్ధంతి శివనాగ మల్లేశ్వరావు, మాచర్ల రమణయ్య, కోట పైడేశ్వరావు, ఆకురాతి హనుమంతరావు, తుమ్మలచర్ల లక్ష్మణరావు, ఎ.జనార్ధనరావు, కెపి బుచ్చయ్య, బి.అర్జునరావు, నందం శ్రీనివాసరావు తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# పెనుగంచిప్రోలు గ్రామానికి తాగునీటి సమస్య లేకుండా చేస్తాం...

### ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్



**పెనుగంచిప్రోలు, జూన్ 25, మేజర్ న్యూస్ :** డిసెంబర్ నుండి తుఫాను కాలనీ, మోడల్ కాలనీ, ఆర్యవైశ్య కాలనీ ప్రజలకు తీరనున్న మంచినీటి సమస్య అని జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ అన్నారు. బుధవారం పెనుగంచిప్రోలు జలజీవన్ మిషన్ పైపులైన్ పనులను ఎమ్మెల్యే రాజగోపాల్ తాతయ్య పరిశీలించారు. జలజీవన్ మిషన్ ద్వారా పెనుగంచిప్రోలు గ్రామానికి మంచినీటి సమస్య తీర్చుటకు రెండు కోట్ల పద్దెనిమిది లక్షలు మంజూరైనవి.అయితే గత ప్రభుత్వం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 50 : 50 నిధులు కేటాయించవలసి ఉండగా గత ప్రభుత్వం తన వాటా కింద 50 శాతం నిధులు చెల్లించలేదు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తన వాటా నిధులు చెల్లించడంతో జల జీవన మిషన్ పనులు ప్రారంభమైనవి. డిసెంబర్ నెలలో ఈ పనులు పూర్తిచేసుకుని ప్రతి ఇంటికి రక్షిత త్రాగునీటి కుళాయిని అందించడం జరుగుతుంది. మాటకు కట్టుబడ్డ ప్రభుత్వంరాష్ట్రంలో కొనసాగు తున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నాంచారయ్య, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చింతల వెంకట సీతారామయ్య, మాజీ డిసి చైర్మన్ వేగినేటి గోపాల కృష్ణమూర్తి, మాజీ జెడ్పిటిసి గజ్జి కృష్ణమూర్తి, మాజీ దేవస్థానం చైర్మన్ కర్ల వెంకటనారాయణ,మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు,కర్ల నాగేశ్వరరావు,తిరుపతిరావు,చుంచు రమేష్ బాబు, నల్లపనేని కొండ, కాకాని బ్రహ్మం, గింజుపల్లి గోపి, మాదినేని విక్రం,మాదినేని వెంకట్రావు, మాదినేని శివ, కంభం చిరంజీవి,పెనుగొండ గోపాలరావు, పాండవులు కొండ, తదితరులు పాల్గొన్నారు.



## వ్యాపారస్తులకు ఫుడ్ సేఫ్టీ శిక్షణ

**జగ్గయ్యపేట, జూన్ 25, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్క ఆహార వ్యాపారి ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్ సర్టిఫికెట్ ను పొంది ఉండాలని ఫుడ్ సేఫ్టీ ట్రైనర్ యశోద దేవి తెలిపారు. పట్టణంలోని లక్ష్మి నరసింహ ఫంక్షన్ హల్ లో జాతీయ ఆహార భద్రత సంస్థ ఆమోదించిన ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ యాక్ట్ 2006, 2017 అక్టోబర్ 6వ ఇన్ టర్న్ ఆఫ్ సెక్షన్ 16(3),2011 లైసెనింగ్, రిజిస్ట్రేషన్ ఫుడ్ బిజినెస్ రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ షెడ్యూల్ 4 ప్రకారంగా వ్యాపారులకు ఫుడ్ సేఫ్టీ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ట్రైనర్ యశోద దేవి మాట్లాడుతూ ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్, సర్టిఫికెట్ ప్రతి వ్యాపారస్తుడు కల్గి ఉండాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత,ఆహార భద్రత,నాణ్యత,పరిసరాల పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని, పరిశుభ్రమైన ఆహారాన్ని తయారుచేసి ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నారు. అలాగే ఆహారంలో చోటు చేసుకునే కల్తీని గుర్తించాలని, నిషేధించిన ఫుడ్ కలర్లని, వాడకూడదని వ్యాపారస్తులకు అవగాహన కల్పించారు.అనంతరం కె విజివిఎం సౌత్ ఇండియా ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్ ఇంచార్జ్ లు టి. సింధు, మోహన్ బాబు మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లాలోని ఆహార సంబంధ వ్యాపార యజమానులు అందరూ ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్ అండ్ సర్టిఫికేషన్ శిక్షణకు సంబంధించిన ధ్రువీకరణ పత్రం కలిగి ఉండాలన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా టీం హెడ్ లు వెంకట్ మేడి, భూక్యా చంద్రశేఖర్, ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్, పి కళ్యాణి, ఎ కళ్యాణి, కె భగవాన్,యుసంధ్య, కె విజయలక్ష్మి, వివిధ రకాల ఆహార పదార్థాల తయారీ వ్యాపారులు, హోటల్స్ రెస్టారెంట్స్, బిర్యానీ పాయింట్స్, కర్రీ పాంట్స్ టీ షాప్ వారు ఫుడ్ వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సొసైటీ సేవలు అభినందనీయం




**చల్లపల్లి మేజర్ న్యూస్:** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవలు అభినందనీయం అని చల్లపల్లి మండల ఎంఆర్ఐ ఘంటసాల కృష్ణమోహన్ అన్నారు. బుధవారం చల్లపల్లి మండలం వెలివోలు ఎస్సీ కాలనీలో అగ్ని ప్రమాద బాధితురాలు కొడాలి ఝాన్సీకి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సహాయం అందచేశారు. రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ వారి సహకారంతో స్టీల్ సామాగ్రి సెట్, హెవీ టార్పాలిన్ అందచేశారు. చల్లపల్లి సబ్ బ్రాంచ్ ద్వారా నిత్యావసర సరుకులు, బియ్యం, దుప్పట్లు, చీర అందచేశారు. సీనియర్ జర్నలిస్ట్ కుంపటి బాబూరావు రెండు చీరలు అందచేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చల్లపల్లి సబ్ బ్రాంచ్ చైర్మన్ నడకుదురు లీలా బ్రహ్మేంద్ర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు పేరం మధుసూధనరెడ్డి, ఆకురాతి హరిప్రసాద్, ట్రెజరర్ ఎండీ.ఏ.కే.జిలాని, బళ్లా మధుసూధనరావు, కావూరి సాల్మన్ రాజు పాల్గొన్నారు.

# నిమ్మకూరు వద్ద లోకేష్‌కు ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు





### మర్యాదపూర్వకంగా కలిసిన పామర్రు, గుడివాడ శాసనసభ్యులు వర్ల, వెనిగండ్ల....

### బొట్టు పెట్టి హారతి ఇచ్చి ఆశీర్వదించిన మహిళలు

**పామర్రు జూన్ 25 మేజర్ న్యూస్ :** రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కు పామర్రు మండలం నిమ్మకూరు గ్రామం వద్ద ఆ గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. బుధవారం మచిలీపట్నంలో జరిగే కార్యక్రమాలలో పాల్గొనేందుకు వెళ్తున్న ఆయనను నిమ్మకూరు గ్రామం వద్ద స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా, గుడివాడ శాసనసభ్యులు వెనిగండ్ల రాము మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా నిమ్మకూరు గ్రామ మహిళలు లోకేష్ కు హారతి ఇచ్చి ఆశీర్వచనం అందించారు. అలాగే లోకేష్ కూడా తన తాత స్వగ్రామమైన నిమ్మకూరును గతంలో దత్తత తీసుకున్నారు. అయితే ప్రస్తుతం నందమూరి బాలకృష్ణ ఈ గ్రామ అభివృద్ధికి చేస్తున్న కృషిని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేస్తూ మామయ్య అభివృద్ధికి పూర్తి స్థాయిలో సహకారం అందిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా పామర్రు మండల పార్టీ అధ్యక్షుడు, నిమ్మకూరు గ్రామ వాసి అయిన కుదరవల్లి ప్రవీణ్‌తో ఆయన ఇష్టాగోష్టిగా ఒక నిమిషం పాటు గ్రామ విషయాల గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ వల్లూరు పల్లి గణేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు గొట్టిపాటి లక్ష్మీదాసు, చాట్ల రమేష్, పలువురు గ్రామస్తులు, పార్టీనాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొని లోకేష్‌కు స్వాగతం పలికారు.

# మండల కేంద్రాల్లో కామన్ ఫెసిలిటీ సెంటర్స్, డ్వాక్రా బజార్లు ఏర్పాటుకు కృషి



### ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)

### ఎన్టీఆర్ భవన్‌లో మండల,అర్బన్ సమాఖ్య అధ్యక్షులతో సమావేశం

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ జిల్లాలోని అర్బన్, గ్రామీణ ప్రాంతాల్లో వున్న యువతీ యువకులకు వివిధ రకాల స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కార్యక్రమాల ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని, అలాగే డ్వాక్రా సంఘాల్లో వున్న మహిళలకు కుటీర పరిశ్రమలపై అవగాహన కార్యక్రమాల ద్వారా స్వయం ఉపాధి కల్పించాలని ఎంపీ కేశినేని శివనాథ్ దిశా నిర్దేశం చేశారు. గురునానక్ కాలనీలో విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో బుధవారం ఎన్టీఆర్ జిల్లాలోని పదహారు మండలాల డ్వాక్రా సంఘాల మండల సమాఖ్య అధ్యక్షులు, ఆఫీస్ బేరర్స్ తో పాటు ఎన్టీఆర్ జిల్లాలోని మున్సిపాలిటీల అర్బన్ సమాఖ్య అధ్యక్షులు, ఆఫీస్ బేరర్స్ తో ఎంపీ కేశినేని శివనాథ్ సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో డి.ఆర్.డి.ఎ పి.డి నాంచరరావు కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు విజన్ ప్రతి కుటుంబంలో ఒక వ్యాపారవేత్త తయారు కావాలన్న ఆశయానికి అనుగుణంగా తను ఎన్టీఆర్ జిల్లాలో వికసిత్ పంచాయతీ కార్యక్రమం ద్వారా గ్రామాల పరిపూర్ణ వికాసం కోసం, తద్వారా గ్రామీణా ప్రాంతాల్లో ప్రజల ఆర్థిక అభివృద్ధికి స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు, కుటీర పరిశ్రమలైన బ్యూటీషియన్స్ కోర్స్, మగ్గం వర్క్స్, కుట్టు మిషన్, ఇస్తారాకుల తయారీ, కాటన్ బ్యాగ్స్, పేపర్ బ్యాగ్స్, సోలార్ రూఫ్ టాప్, సోలార్ డ్రైయర్లు, ప్యాకింగ్ మిషన్ వంటి వాటిల్లో శిక్షణ ఇప్పిస్తామన్నారు., అలాగే కేశినేని ఫౌండేషన్ ద్వారా పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో ఈ కృషి ముమ్మరం చేస్తున్నట్లు తెలియజేశారు.ప్రతి మండల కేంద్రంలో కామన్ ఫెసిలిటీ సెంటర్లు ఏర్పాటు చేసి, ఈ సెంటర్స్ లో యువతకు కావాల్సిన స్కిల్ డెవలప్ మెంట్ పై ఇవ్వటం, అలాగే కుటీర పరిశ్రమలపై శిక్షణ కార్యక్రమాలు ఇవ్వటానికి జిల్లా అధికారుల సహాయంతో చర్యలు వేగవంతం చేసినట్లు తెలియజేశారు. అలాగే చదువుకున్న యువతకు జాబ్ మేళాల ద్వారా ఉద్యోగావకాశాలు కల్పించబడతాయని తెలియజేశారు. అదే విధంగా ఇప్పటికే స్వయం సహాయక సంఘాలు తయారు చేస్తున్న ఉత్పత్తుల అమ్మకాలు, మార్కెటింగ్ కొరకు మండల కేంద్రాల్లో డ్వాక్రా బజార్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలియజేశారు.అదే విధంగా మహిళలు మానసిక ఉల్లాసం కోసం వారి శక్తి సామార్థ్యాలు పెంచటం కోసం, వివిధ పండగల సమయాల్లో ఆటలపోటీలు నిర్వహిస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సాధికారత కోసం, పరిపూర్ణ గ్రామాభివృద్ధి కోసం కృతనిశ్చయంతో వున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డ్వాక్రా సంఘాల జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు కందుల కల్పన, డ్వాక్రా సంఘాల జిల్లా అర్బన్ అధ్యక్షురాలు కె. మీనాక్షి, ఎన్టీఆర్ జిల్లా ఎన్.ఐ.ఆర్.డి ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్స్ జి.వి.నరసింహారావు, సొంగా సంజయ్ వర్మ, మండల సమాఖ్య అధ్యక్షులు గద్దె రాజ్యలక్ష్మీ, నాదెండ్ల నాగమణి, కృష్ణవేణి, బొడ్డె జ్యోతి, సి.హెచ్. కృష్ణ వేణి, అరుణ కుమారి, చప్పిడి శ్రీలత, దేవరపల్లి హైమవతి, కొమ్మురి శిరీష, నంద్రు చేబి, ప్రేమకుమారి, రామలక్ష్మీ, పద్మావతి, వెలుగు పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు పి.కరుణ, విజయవాడ పశ్చిమం టి.ఎల్.ఎఫ్ ప్రెసిడెంట్ దుర్గా, విక్టరీ టి.ఎల్.ఎఫ్ త్రివేణీ కూడా పాల్గొన్నారు.

# జగన్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలి..

### న్యాయవాది కర్రా సుధాకర్




**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** సింగయ్య మృతికి కారకుడైన పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని న్యాయవాది, తెలుగుదేశం పార్టీ ఎస్సీ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి కర్రా సుధాకర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.బుధవారం స్థానిక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పోలీసుల 100 మందికి పరిమితం కావాలని చెప్పినప్పటికీ పట్టించుకోకుండా జగన్ బలనిరూపణ చేసుకోవాలని చేసిన ప్రయత్నం కారణంగానే ముగ్గురు మృతి చెందారని అన్నారు. వైసీపీ కార్యకర్త సింగయ్య జగన్ ప్రయాణిస్తున్న కారు క్రింద పడితే అతడిని ఆసుపత్రికి తరలించకుండా లాగి పక్కన పడవేసి వెళ్లిపోయారని, ఈ నిర్లక్ష్యం కారణంగానే సింగయ్య మృతి చెందారని అన్నారు. ప్రమాదం జరిగిన సమయంలో ఎవరైనా వారి పరిస్థితి ఎలా ఉందో తెలుసుకునేందుకు ప్రయత్నించి వారిని ఆసుపత్రికి తరలిస్తారని కానీ జగన్ మాత్రం ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని లాగి పొదల్లో పడేసి వెళ్లిపోయారు అంటే జగన్ మనస్తత్వం ఎలాంటిదో అర్థం అవుతుందన్నారు.. జగన్ కు చట్టాల పట్ల కనీస గౌరవం లేదని తామేదో చట్టానికి అతీతులు అన్నట్లు వ్యవహరిస్తున్నారన్నారు. ప్రమాదానికి కారణమైన వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకోవడం చట్టపరమైన విచారణలో భాగమని, అస్ విషయాన్ని కూడా జగన్ రాజకీయం చేసేలా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని సుధాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ను వెంటనే అరెస్ట్ చెసి జైలుకు పంపించడంతో పాటు ఆయనపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని సుధాకర్ పునరుద్ఘాటించారు.

## ఎడ్లబండ్ల పూటీ లాగుడు ప్రదర్శనలు ప్రారంభించిన ఎమ్మెల్యే



**పమిడిముక్కల జూన్ 25 మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఐనపూరు గ్రామంలో ఏర్పాటుచేసిన కృష్ణాజిల్లా పూటీ లాగుడు ఎడ్లబండ్ల ప్రదర్శనను స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ప్రారంభించారు. శ్రీశ్రీశ్రీ ఐన పూరు గంగానమ్మ తల్లి, రాజేశ్వరి తల్లి, అంకమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామ స్తులు ఏర్పాటుచేసిన ఈ ఎడ్లబండ్ల ప్రదర్శన కు ముందుగా పూజలు నిర్వ హించి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రా మీణ ప్రాంతాలలో ఇటువంటి ప్రదర్శనలు నిర్వహించడం ద్వారా పశుపోష కాన్ని పెంపొందించేందుకు దోహద పడినట్లు అవుతుందని పేర్కొన్నారు. అలాగే ఈ పశు ప్రదర్శనలో పాల్గొంటున్న రైతులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజాతో పాటు జనసేన పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ తాడిశెట్టి నరేష్, తెలుగుదేశం మండల అధ్య క్షుడు రాజులపాటి శ్రీనివాసరావు, ఆ పార్టీ నాయకులు జక్కా శ్రీనివాసరావు, ఘంటా సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్యే కుమార్ రాజాను, ఇతర నాయకులను సత్కరించారు.

## వృద్ధులకు ఇళ్ల వద్దే రేషన్ సరుకులు అందించండి



**పెదపారుపూడి జూన్ 25 మేజర్ న్యూస్ :** మండలంలో 65 సంవత్సరాల పైబడిన వారందరికీ ఈనెల 26వ తేదీ నుండి ఇంటి వద్దకే వెళ్లి రేషన్ సరుకులు అందించాలని తహసిల్దార్ బి.శ్రీను నాయక్ డీలర్లను ఆదేశించారు. తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రేషన్ డీలర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతినెల 1వ తేదీ నుండి రేషన్ ఇస్తున్నప్పటికీ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఐదు రోజుల ముందుగా అంటే ఈ నెల 26వ తేదీ నుండి వృద్ధులకు ఇంటి వద్దకు వెళ్లి సరుకులు అందించాలని సూచించారు. ఈ ఐదు రోజుల వ్యవధిలో ప్రతి డీలరు తన పరిధిలో గల వృద్ధులకు నూరు శాతం రేషన్ అందించాలని, ఎవరైనా డీలర్లు అలక వహిస్తే వారిపై కఠినంగా చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు.

## నూతనంగా నిర్మిస్తున్న బోర్లను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్



**నందిగామ, జూన్ 25, మేజర్ న్యూస్:** పట్టణం పలు ప్రాంతాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, స్థానిక శాసన సభ్యురాలు, తంగిరాల సౌమ్య ఆదేశానుసారం పట్టణంలోని 11 వ వార్డు, చాపల మార్కెట్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న బోర్లను కూటమి నేతలతో కలసి మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో నందిగామ పట్టణం అభివృద్ధి వైపు పరుగులు పెడుతుందని రాష్ట్ర ఆర్థిక పరిస్థితి లోటు లో ఉన్న ఎమ్మెల్యే చొరవతో కూటమి ప్రభుత్వం అసాధ్యాన్ని సైతం సుసాధ్యం చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999